WWW.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

25-12-2024



## రాజ్యాంగాన్ని బలహీనపరచడమే బిజెపి ప్రధాన లక్ష్యం

- అమిత్ షా వ్యాఖ్యలతో అందరూ బాధపడుతున్నారు
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

ప్రధానవార్త మెయిన్‌లో



# సంక్రాంతికి గ్రాండ్ ఓపెనింగ్

- సంక్రాంతి రోజున మోడల్ ఇందిరమ్మ ఇళ్ళు ప్రారంభం..
- కూసుమంచి లో వేగవంతంగా ఇందిరమ్మ మోడల్ ఇళ్ళు నిర్మాణం
- ప్రారంభించనున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ఆలోపే ఇందిరమ్మ కమిటీల ద్వారా లబ్ధిదారుల ఎంపిక

ప్రధాన వార్త మెయిన్‌లో



# ఇల్లు కావాలంటే పన్ను కట్టాల్సిందే!

- సర్వే పేరుతో పన్నులు వసూలు చేస్తున్న అధికారులు
- వివరాలు సేకరించకుండానే పేర్లు నమోదు
- పక్కదారి పడుతున్న ఇందిరమ్మ పథకం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం పక్కదారి పడుతుంది. అర్హులైన నిరుపేదలను గుర్తించాల్సిన అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు తప్పుడు సంకేతాలను పంపిస్తున్నారు. ప్రధానంగా గ్రామాలలో ఇంటి పన్నులు వసూలు చేయాలని లక్ష్యంతో అధికారులు ఈ చర్యలకు పూనుకున్నారు.



# ఖమ్మం ప్రజలకు శాశ్వత విముక్తి

## మున్నేరు రిటైనింగ్ వాల్ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయండి

- మున్నేరు రిటైనింగ్ వాల్ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయండి
- ఖమ్మం, పాలేరు ప్రజల సంక్షేమం కోసం 23 కిలోమీటర్ల రిటైనింగ్ వాల్
- రిటైనింగ్ వాల్ నిర్మాణంపై ప్రతినెల సమీక్ష
- రాష్ట్ర రెవిన్యూ , గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

వరద ముంపునుంచి ఖమ్మం ప్రజలకు శాశ్వతంగా విముక్తి కల్పించేందుకు గాను చేపట్టిన మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు సచివాలయంలో రిటైనింగ్ వాల్ పనుల పురోగతిపై ఇరిగేషన్ అధికారులతో సమీక్షించారు.

ఖమ్మం, మహా

మహా పత్రిక
ANN తెలుగు







# ఖమ్మం ప్రజలకు శాశ్వత విముక్తి

**మున్నేరు రిటైనింగ్ వాల్ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయండి**

- ఖమ్మం, పాలేరు ప్రజల సంక్షేమం కోసం 23 కిలోమీటర్ల రిటైనింగ్ వాల్
- రిటైనింగ్ వాల్ నిర్మాణంపై ప్రతినెల సమీక్ష
- రాష్ట్ర రెవిన్యూ , గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**ఖమ్మం, డిసెంబరు 24, మహా:** వరద ముంపు నుంచి ఖమ్మం ప్రజలకు శాశ్వతంగా విముక్తి కల్పించేందుకు గాను చేపట్టిన మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు సచివాలయంలో రిటైనింగ్ వాల్ పనుల పురోగతిపై ఇరిగేషన్ అధికారులతో సమీక్షించారు. ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా, స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇఎన్‌సీ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## నదికి గోడలు నిర్మిస్తాం

మంత్రి పొంగులేటి మాట్లాడుతూ మున్నేరు ముంపు నుంచి ఖమ్మం పట్టణాన్ని కాపాడేందుకు నదికి ఇరువైపులా ఆర్ సిసి కాంక్రీట్ గోడలు నిర్మిస్తున్నామని, ఖమ్మం నగరంలో ముంపునకు అవకాశం లేకుండా సరైన మార్గంలో వరద ప్రవాహాన్ని నడిపించేందుకు సరైన డిజైన్ తో వాల్ నిర్మించాలని అధికారులకు సూచించారు. వాల్ నిర్మాణపనులు మరింత వేగం పెరగాలని , నెలలో రెండు సార్లు స్వయంగా తానే పర్యవేక్షిస్తానని అన్నారు. ఈ వాల్ నిర్మాణానికి అవసరమయ్యే భూ సేకరణను చేపట్టాలని ఇందుకు సంబంధించి రెండు, మూడు రోజుల్లో ఖమ్మం జిల్లాలోని అధికారులతో సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. వాల్ నిర్మాణానికి ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. 1969 నుంచి 2024 సెప్టెంబర్ వరకు వచ్చిన వరదలను దృష్టిలో పెట్టుకొని వాల్ నిర్మించాలని అన్నారు. ఇటు ఖమ్మం అటు పాలేరు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలకు సౌకర్యం కల్పించేలా సుమారు 23 కిలోమీటర్ల మేర వాల్ నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు.

# సంక్రాంతికి గ్రాండ్ ఓపెనింగ్

## సంక్రాంతి రోజున మోడల్ ఇందిరమ్మ ఇళ్ళు ప్రారంభం..

**పాలేరు డిసెంబర్ 24,మహా:** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేసే పనిలో నిమగ్నమైంది తెలంగాణ ప్రభుత్వం. మొదటి విడత రాష్ట్ర వ్యాప్తంగా 4లక్షలకు పైగా ఇండ్లను మంజూరు చేసిన ప్రభుత్వం, అందుకు సంబంధించిన ప్రక్రియను రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించింది. దక్షిణ అయోధ్యగా పిలవబడే శ్రీ భద్రాచల రామయ్య సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించగా, అట్టి ఇందిరమ్మ ఇండ్ల నమూనాను గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. అందులో భాగంగానే నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున మంజూరు చేసిన ప్రభుత్వం, ఆ ఇండ్ల నిర్మాణానికి మోడల్ ఇంటిని నిర్మాణం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు ప్రతి నియోజకవర్గానికి ఒక మోడల్ ఇంటిని నిర్మాణం చేసిందేందుకు నిధులు మంజూరు చేయగా, మొదటి ఇంటిని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గంకు కేటాయించగా, ఇటీవలే కొద్ది రోజుల క్రితం కూసుమంచి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో మోడల్ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అతి త్వరలోనే మోడల్ ఇంటిని ప్రారంభించాలని, పనులు వేగవంతంగా చేపట్టి నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు మంత్రి ఆదేశించారు.

### వేగవంతంగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం

కూసుమంచి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో నిర్మాణం చేపట్టిన



ఇందిరమ్మ మోడల్ ఇళ్ళు నిర్మాణ పనులు శర వేగంగా జరుగుతున్నాయి.. కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి ఈ ఇందిరమ్మ మోడల్ ఇంటిని నిర్మాణం చేస్తుండగా ఆ నిర్మాణ పనులను క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణ చేస్తున్నారు. పది రోజుల్లోనే పనులు పూర్తి చేస్తామని జీవన్ రెడ్డి చెబుతున్నారు..

### సంక్రాంతికి ప్రారంభం..

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేసిన ప్రభుత్వం వచ్చే సంక్రాంతి పండుగకు పూర్తి స్థాయిలో అమలు చేయనున్నారు. ఇప్పటికే మోడల్ ఇండ్లను ఆయా నియోజకవర్గ కేంద్రాలలో నిర్మాణం చేస్తుండగా, సంక్రాంతి పండుగకు పూర్తి స్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ సిబ్బంది ఇందిరమ్మ యాప్ ద్వారా దరఖాస్తుదారుల ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తున్నారు. దరఖాస్తు దారుల వివరాలను యాప్ లో పొందపరుస్తు ఆన్ లైన్ చేస్తున్నారు. ఈ ప్రక్రియ ఈనెలాఖరులోగా పూర్తి చేసి, జనవరి 5 నుంచి లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించనుంది. ఇందిరమ్మ కమిటీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. ఎంపిక అనంతరం సంక్రాంతి నుంచి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించేందుకు ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. మొదటిగా సంక్రాంతి పండుగ రోజున రాష్ట్ర వ్యాప్తంగా మోడల్ ఇండ్లను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు రాష్ట్రంలో మొదటిగా పాలేరు నియోజకవర్గ కేంద్రంలోని కూసుమంచి లో నూతనంగా నిర్మాణం చేస్తున్న మోడల్ ఇంటిని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించి పూర్తి స్థాయిలో పథకాన్ని ప్రారంభించేందుకు జెండా ఊపినున్నారు. మొత్తానికి వచ్చే ఏడాది సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మోక్షం లభించనుంది.

# పాస్టర్లకు క్రిస్మస్ కానుక

**సత్తుపల్లి, డిసెంబర్24: మహా:** పట్టణ పరిధిలోని క్రిస్టియన్ కౌన్సిల్, హెూప్స్ మినిస్ట్రీస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో సుమారు 50 మంది పాస్టర్లకు స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్,మట్టా దయానంద్ విజయకుమార్ చేతుల మీదుగా క్రిస్మస్ కానుకగా బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీస్తు పుట్టుకను పురస్కరించుకొని జరుపుకునే క్రిస్మస్ పండుగ భక్తుల జీవితాల్లో వెలుగులు నింపాలని. ప్రతి ఒక్కరు సంతోషంగా జీవించాలని ఆకాంక్షిస్తూ క్రైస్తవ భక్తులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చలగళ్ళ నరసింహారావు, పాస్టర్ అలవాల కరుణాకర్, కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా, హెూప్ మినిస్ట్రీస్ సేవా సంస్థ సభ్యులు,%చీజఙ% సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## 26న భారీ ప్రదర్శన ఆవిర్భావసభ




**ఖమ్మం , డిసెంబర్ 24, మహా:** భారత కమ్యూనిస్టుపార్టీ వందో సంవత్సరం లోకి అడుగిడుతున్న సందర్భంగా డిసెంబర్ 26వ తేదీ ఉదయం 10 గంటలకు ఖమ్మంలో పాత కలెక్టరేట్ నుండి భక్తరామదాసు కళాక్షేత్రం వరకు ఎర్రకవాత్ నిర్వహించనున్నామని భక్తరామదాసు కళాక్షేత్రం ఆవిర్భా సభ నిర్వహిస్తామని సి.పి.ఐ జాతీయ సమితిసభ్యులు బాగం హేమంతరావుతెలిపారు. తొలుత ఇందిరానగర్ లో ఏర్పాటు చేసిన పైలాను వద్ద శత సంవత్సర ఉత్సవాలకు చిహ్నంగా అరుణ పతాకాన్ని ఆవిష్కరించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సి.పి.ఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యురాలు పశ్యపద్మపాల్గొంటారని ఆయన తెలిపారు. మీడియా సమావేశంలో సి.పి.ఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్ మహ్మద్ మౌలానా, సి.పి.ఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఎస్.కె. జానిమియా, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్లు పాల్గొన్నారు.

## దోచుకునేందుకే నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానం



**వైరా , డిసెంబరు 24, మహా:** రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయకుండా కేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులు దోచుకునేందుకు వీలుగా కేంద్ర నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానాన్ని తీసుకువచ్చిందని ఇది దేశ వ్యవసాయానికి వాస్తవ సాగుదారులకు ప్రజలకు ఎంతో హానికరమని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. మంగళవారం సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) పిలుపు మేరకు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా రింగ్ రోడ్డు సెంటర్లో కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్లే కార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన చేపట్టి నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రాలను దగ్ధం చేసి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు , జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు మాజీ ఎంపిపి బొంతు సమత, మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు, రైతు సంఘం నాయకులు కురుగుంట్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షాను వెంటనే భర్తరఫ్ చేయాలి!



**పాలేరు, డిసెంబర్ 24,మహా:** భారత రాజ్యాంగ నిర్మాత, మొదటి న్యాయశాఖ మంత్రి డాక్టర్ బి. ఆర్. అంబెద్కర్ ను అవహేళన చేస్తూ, అవమానించిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను వెంటనే మంత్రివర్గం నుండి ప్రధాని మోడీ భర్తరఫ్ చేయాలని వాయిస్ ఆఫ్ పీపుల్ వాట్సప్ గ్రూప్ రూపకర్త, కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకుడు మొహమ్మద్ రఫీ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబెద్కర్ పేరును అగౌరవంగా అంబెద్కర్, అంబెద్కర్, అంబెద్కర్ అని హేళనతో ఉచ్చరిస్తూ, ఇలా ఉచ్చరించడం కొందరికి ఫ్యాషన్ అయిందని పేర్కొనడం గమనార్హం మని, ఇది భారత జాతికి అవమానంగా అభివర్ణించారు. భారతీయ జనతా పార్టీకి, ప్రధానమంత్రి మోడీకి దేశం పట్ల, గౌరవం, ప్రేమ ఉంటే గనుక, వెంటనే మంత్రివర్గం నుండి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వచ్చే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## సంక్షేమానికి సూచిక ఇందిరమ్మ రాజ్యం

**కామేపల్లి డిసెంబర్ 24 ( మహా):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని సంక్షేమ అభివృద్ధి సూచిక ఇందిరమ్మ రాజ్యం అని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు కామేపల్లి మండల కేంద్రం రైతు వేదికలో సీఎం రిలీఫ్ ఫండ్ కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలను ఆదుకోవడంలో రాజీలేకుండా ముందుకు సాగుతుందని అన్నారు ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదల రాజ్యం అని నిత్యం ప్రజా సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా పథకాలు ముందుకు తీసుకొస్తుందని తెలిపారు.

మహా పత్రిక
ANN తెలుగు

# డిజిటల్ ఇండియాలో కొత్త అధ్యాయం

## గ్రామీణాభివృద్ధికి కామన్ సర్వీస్ సెంటర్ పథకం కీలకం

- ఖమ్మం జిల్లాకు డిజిటల్ ఇండియా కొత్త సౌకర్యాలు
- దేశవ్యాప్తంగా 10 జిల్లాలలో ఖమ్మం జిల్లాకు చోటు
- అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం, డిసెంబర్ 24: మహా:** డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కామన్ సర్వీస్ సెంటర్ పథకం, గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ సేవలు నేరుగా అందించడానికి వేదికగా మారుతోంది. దేశవ్యాప్తంగా లక్షలాది సి.ఎస్.సి.ల ద్వారా సంక్షేమ పథకాలు, వైద్య, విద్య, ఉపాధి, పర్యాటక, వ్యవసాయ సహకారం వంటి అనేక రంగాలకు చెందిన సేవలు అందించబడుతూ, గ్రామీణ అభివృద్ధిలో నూతన అధ్యాయానికి నాంది పలుకుతోందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్, ఖమ్మం జిల్లాకు కేటాయించిన సి.ఎస్.సి. వాహనాన్ని ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా కామన్ సర్వీస్ సెంటర్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, దీని ద్వారా ప్రజలకు వివిధ సంక్షేమ పథకాలు, వైద్య, విద్య, ఉపాధి, ఈ మొబిలిటీ, గ్రామీణ ఈ స్టోర్, న్యాయ సేవలు, పర్యాటక, వ్యవసాయ సహకారం, ఇతర రంగాలకు సంబంధించిన సేవలు వంటివి ప్రజలకు నేరుగా ఉచితంగా అందించేందుకు వీలు పడుతుందని అన్నారు. దేశంలో ఇప్పటి వరకు స్థానిక పారిశ్రామిక వేత్తలచే 5.5 లక్షల కామన్ సర్వీస్ సెంటర్లు పనిచేస్తున్నాయని, వీటి ద్వారా స్థానికంగా ఉపాధి అందడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఈ- సేవలు అందుతున్నాయని అన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు నేరుగా అందాలనే ప్రధానమంత్రి ఆశయాన్ని సి.ఎస్.సి. నిజం చేస్తుందని అన్నారు. డిజిటల్ ఇండియా కామన్ సర్వీస్ సెంటర్ ప్రాజెక్టును దేశవ్యాప్తంగా 10 జిల్లాలలోనీ 4740 గ్రామ పంచాయతీల్లో మెరుగైన సేవలు, మౌళిక సదుపాయాలు ఈ గవర్నమెంట్ సర్వీస్ ఇండియా లిమిటెడ్ ద్వారా అమలు చేయడానికి ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ఖమ్మం జిల్లాను దీనికి ఎంపిక చేశారని, ఈ పథకం క్రింద కామన్ సర్వీస్ సెంటర్ ఈ గవర్నెన్స్ లిమిటెడ్ ద్వారా జీపిఎస్ ఉన్న వాహనం ద్వారా ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం, అవగాహన కార్యక్రమాలు చేయడం, కార్యక్రమాల కోసం అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. రాజేశ్వరి, ప్రాజెక్టు జిల్లా కో ఆర్డినేటర్ షేక్ ఫయాజ్, ఈ.డి.ఎం. దుర్గా ప్రసాద్, జిల్లా మేనేజర్ పి. సురేష్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు తెలిపారు.

## ధాన్యం చివర గింజ వరకు కొనుగోలు చేస్తాం



**నేలకొండపల్లి, డిసెంబర్ 24 మహా:** ధాన్యం చివర గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులు ఆందోళన చెందనవసరం లేదని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ను మంగళవారం సందర్శించారు. అక్కడ ఉన్న రైతుల ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేంద్రం నిర్వాహకులతో మాట్లాడారు... రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు...జిల్లాలోని డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 29 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ -కేంద్రాల ద్వారా దాదాపు 2 లక్షల క్వింటాల ధాన్యం ను కొనుగోలు. చేసినటు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ కె.సందీప్, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, వివిధ సొసైటీ చైర్మన్ లు గూడవల్లి రాంబ్రహ్మం, అనంతు కాశయ్య, సొసైటీ సీఈవో లు ఏ.నాగేశ్వరరావు, జగదీష్, మార్కెట్ కార్యదర్శి నాగేశ్వరీ, సూపర్వైజర్ భాస్కర్ పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

**ఖమ్మం , డిసెంబరు 24, మహా:** రెవెన్యూ వ్యవస్థలో తిరిగి వీఆర్వోలకు అవకాశం కల్పించినందుకు గాను ప్రజా ప్రభుత్వానికి తామెప్పుడు రుణపడి ఉంటామని రెవిన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేందర్ రావు హర్ష వ్యక్తం చేశారు. మంగళవారం మంగళవారం ఖమ్మం లోని టీటీడీసీ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేంద్రరావు , పలువురు రాష్ట్ర కమిటీ , జిల్లా కమిటీ సభ్యులతో కలిసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పై ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో గ్రామ రెవెన్యూ వ్యవస్థ రద్దు కావడంతో రెండున్నర సంవత్సరాలుగా మానసిక వేదనతో ఆందోళనలో ఉన్న రాష్ట్రవ్యాప్తంగా 5,139 మంది వీఆర్వోల కుటుంబాలకు అండగా నిలుస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం వీఆర్ఓ లను రెవిన్యూలోకి ఆప్షన్ పద్ధతిలో తీసుకుంటూ నిర్ణయించడం చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని అన్నారు .

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**పాలేరు, డిసెంబర్ 24, మహా:** డిసెంబర్ 25న క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆ వీధినంతా రంగురంగుల విద్యుత్ దీపాలతో రంగు కాగితాలతో నక్షత్రాలతో అలంకరించి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పాస్టర్లు ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. సెమి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెంట్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పండుగను అందరు సంతోషంగా జరుపుకోవాలని, అందరు సంతోషంగా ఉండాలని, అందర్ని యేసుప్రభు చల్లగా చూడాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెంట్ర అంజయ్య, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్ గ్రామశాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, నాయకులు గోపగాని వీరబాబు, పెంట్ర వెంకన్న, గుమ్మడెల్లి బిక్షం, జల్లి వెంకన్న, గుమ్మడెల్లి నగేష్, గుమ్మడెల్లి వీరబాబు పాస్టర్లు , భక్తులు పాల్గొన్నారు.



## పోలీసు అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం, డిసెంబర్ 24, మహా:** హత్య కేసులో ఆరుగురు నిందుతులకు జీవిత ఖైదు శిక్ష, మరొకరికి ఐదు సంవత్సరాలు శిక్ష పడేలా సాక్ష్యాధారాలు సేకరించి పకడ్బందీగా చర్యలు చేపట్టిన పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించి రివార్డ్ అందజేశారు.

**2019 సెప్టెంబర్ 10న రాజకీయ** వివాదాల కారణంగా పెనుబల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రహ్మళకుంటలో జరిగిన హత్య కేసులో ఆరుగురికి జీవిత ఖైదు, రూ.10వేల జరిమానా, ఒకరికి ఐదేళ్ల జైలుశిక్ష రూ.5వేల జరిమానా విధిస్తూ సత్తుపల్లి కోర్టులో జిల్లా ఆరో అదనపు న్యాయమూర్తి శ్రీ గౌరవ ఎం. శ్రీనివాస్ గారు ఇటీవల తీర్పు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఈరోజు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్తులింగయ్య, ఎస్సై వేంకటేశ్ , సిఐలు టి.రవికుమార్ , కరుణాకర్, ఎస్సై నాగరాజు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అబ్దుల్ బాషా, కోర్టు డ్యూటీ ఆఫీసర్ (కానిస్టేబుల్ ) గిరి, హెూంగార్డు సురేష్ బాబు అభినందించారు.

## ఆశా వర్కర్ల బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

**ఖమ్మం రూరల్, డిసెంబర్ 24, మహా:** ఖమ్మం రూరల్ మండలం జలగం నగర్ లో సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల బస్సు యాత్ర పోస్టర్లు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమల్లపల్లి మోహన్ రావు మాట్లాడుతూ... 2023 సెప్టెంబర్ లో ఆశా వర్కర్స్ చేపట్టిన సమ్మెకు సంఘీభావంగా పిసిసి అధ్యక్షుడు హెూదాలో తమ ప్రభుత్వం రాగానే సమస్యలను పరిష్కరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. కానీ సంవత్సరం గడుస్తున్నప్పటికీ హామీ అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. కావున మరో మారు ఆశా కార్యకర్తలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం బస్సు యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా నాయకులు మాచర్ల సుభద్ర ,మండల నాయకులు డి మమత, నాగమణి ,అరవపల్లి శ్రీనివాసరావు, ఏర్పుల శ్రీనివాసరావు, కొండం కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులకు ఊరట

## ప్రజా ప్రతినిధుల బకాయిల విడుదల

- 10 లక్షలలోపు నిధులకు లైన్ క్లియర్
- బకాయిలపై బీఆర్ఎస్ నేతల విమర్శలు అనుచితం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**ఖమ్మం, డిసెంబర్ 24 , మహా:** ప్రజా ప్రతినిధుల పెండింగ్ బిల్లుల సమస్యకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, సర్పంచులు, జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు వంటి స్థానిక ప్రజా ప్రతినిధులు 7-12-2023 నాటికి చేసిన పనులకు సంబంధించి సుమారు ?1,300 కోట్ల పెండింగ్ బిల్లులు ఉన్నాయని వెల్లడించారు. ఇందులో 10 లక్షల లోపు బకాయిల విలువ దాదాపు ?400 కోట్లు ఉంటుందని వివరించారు.



### ప్రతినిధుల ఇబ్బందులపై దృష్టి

సర్పంచులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి పరిశీలించామని, వీలైనంత త్వరగా 10 లక్షల లోపు బకాయిలను విడుదల చేయాలని నిర్ణయానికి వచ్చామని తెలిపారు. స్థానిక సంస్థల్లో ప్రతినిధులతో పనులు చేయించి, బిల్లులు విడుదల చేయకపోవడం వల్ల గత ప్రభుత్వ నేతలు ప్రజలను ఎడారి కష్టాల్లో ముంచారని విమర్శించారు.

### బీఆర్ఎస్ నేతలపై విమర్శలు

పెండింగ్ బిల్లులపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలను ధిక్కరించిన భట్టి, ఈ అంశంపై వారు మాట్లాడటమే అనుచితం అని అన్నారు. "ప్రజా ప్రతినిధుల ఇబ్బందులకు కారణమైన బీఆర్ఎస్ నేతలు ఎలాంటి నైతిక హక్కులు లేకుండా రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేయడం సమంజసం కాదని" ఆయన అన్నారు.

### ప్రభుత్వం కట్టుబాటు

ప్రజా ప్రతినిధుల హక్కులను పరిరక్షించేందుకు, వారి సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. 10 లక్షల లోపు బకాయిలను తొలిదశలో విడుదల చేసి, మిగిలిన బిల్లులపై సత్వర నిర్ణయం తీసుకుంటామని భట్టి తెలిపారు.

## శ్రీ శ్రీ సర్కిల్ దగ్గర ఎన్ఎస్పి కెనాల్ పై బ్రిడ్జి నిర్మించండి

**ఖమ్మం సిటి, డిసెంబర్ 24, మహా:** టేకులపల్లి డబుల్ బెడ్ రూమ్స్ నుండి శ్రీశ్రీ సర్కిల్ బైపాస్ రోడ్డు చేరేందుకు ఎన్ఎస్పీ కెనాల్ పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని సీపీఎం డిమాండ్ చేసింది. ప్రస్తుత బ్రిడ్జి రద్దీతో ప్రజలు ప్రమాదాలు, అసౌకర్యాలు ఎదుర్కొంటున్నారని సీపీఎం నాయకులు అన్నారు. 60 అడుగుల ఎయిర్పోర్ట్ రోడ్డును పునరుద్ధరించి కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపడితే రాకపోకలు సులభమవుతాయని తెలిపారు. డిమాండ్ పరిష్కరించకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఎర్ర శ్రీకాంత్, వై విక్రం, దొంగల తిరుపతిరావు, పిన్నింటి రమ్య, ఎం.ఏ. జబ్బార్, చింతల రమేష్, నల్లమల సత్యనారాయణ పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి జట్టుకు ఇద్దరు విద్యార్థులు ఎంపిక

**నేలకొండపల్లి, డిసెంబర్ 24 మహా:** గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు కబడ్డీలో ప్రతిభ చూపారు. జిల్లా స్థాయి లో 'సత్తా చాటి... రాష్ట్ర స్థాయి జట్టు కు ఎంపికయ్యారు. ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ ఎంపికల కోసం నిర్వహించిన పోటీలో మండలం కు చెందిన ఇరువురు చోటు సంపాధించారు. బాలికల జట్టు కు బైరవునిపల్లి గ్రామానికి చెందిన జీ.తేజ, బాలుర జట్టు లో బోదులబండ కు చెందిన జీ.గోపి అనే విద్యార్థులు కబడ్డీ జట్టులో ఎంపికైయ్యారు. ఈ నెల 27 నుంచి 30 వరకు జనగామ జిల్లాలో జరిగే కబడ్డీ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నారు. నేలకొండపల్లి మండలం లోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి జట్టులో చోటు సాధించటం పట్ల పలువురు అభినందించారు. రాష్ట్రం నుంచి జాతీయ స్థాయి జట్టుకు





ఎంపిక కావాలని ఎంపీడీఓ యం.యర్రయ్య, తహశీల్దార్ మానిక్రావ్, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, పీఈటీ సొడెపొంగు ప్రశాంత్ తదితరులు ఆకాంక్షించారు.

## సిపిఐ శతవసంత వేడుకలను జయప్రదం చేయండి

**ఖమ్మం రూరల్/ డిసెంబర్ 24 , మహా :** ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో ఉదయం 11 గంటలకు ప్రారంభం కానున్న సిపిఐ పార్టీ శతవసంత వేడుకలను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాడిత పీడిత ప్రజల పక్షాన అండగా నిలుస్తూ 100 వసంతాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే యుద్ధప్రాతీపధికన పూర్తి చేయాలి

**నేలకొండపల్లి, డిసెంబర్ 24 మహా:** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వే ను యుద్ధప్రాతిపధికన పూర్తి చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండలం లోని మంగాపురంతండా, నాచేపల్లి, బైరవునిపల్లి గ్రామాలలో మంగళవారం సర్వే ను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. పలు గ్రామాలలో సర్వే లో పాల్గొని స్వయంగా లబ్దిదారుల తో మాట్లాడారు...సర్వేలోని అంశాల ను వారి నుంచి అడిగి తెలుసుకున్నారు. ఫోటోలు స్వయంగా తీసి సిబ్బంది కి సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ఇందిరమ్మ లబ్దిదారుల సర్వే బుధవారం తో ముగుస్తున్నందున్న దరఖాస్తుదారులు అంతా సర్వే కు సహకరించాలని సూచించారు. సర్వే బృందం ప్రతీ. ఒక్కరికి ముందుగానే సమాచారం అందించాలని ఆదేశించారు. ఈ -కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ. ఆయా పంచాయతీ కార్యదర్శులు. ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



## హ్యాపీ కిడ్స్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు

**ఖమ్మం రూరల్, డిసెంబర్ 24, మహా :** ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డులో గల హ్యాపీ కిడ్స్ స్కూల్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు ప్రిన్సిపాల్ ఉమా ప్రదీప్, దుర్గా ప్రభాకర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలను అట్టహాసంగా జరుపుకున్నారు. చిన్నారులు ధరించిన శాంటా క్లాజ్, ఏంజెల్ వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పండుగ వాతావరణం ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు ఆశాజ్యోతి, శారద, కళ్యాణి ,అమూల్య, వినోద ,రజిని ,శిరీష, సంధ్యారాణి ,రాజేశ్వరి, అనూష ,మమత, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు



## మాగంటి తిరుమలయ్య, వెంకటేశ్వర్లుకు నివాళులు

**తల్లాడ డిసెంబర్ 24 (మహా న్యూస్) :** అనారోగ్యంతో మృతి చెందిన తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన మాగంటి తిరుమలయ్య మాగంటి వెంకటేశ్వర్లు లకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు పోట్రు శ్రీనివాసరావు ఆయన మాట్లాడుతూ మన మధ్యలోనే ఉంటూ అకాల మరణం చెందిన తిరుమలయ్య వెంకటేశ్వర్లు మృతి చెందడం బాధాకరమని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని తిరుమలయ్య కుమారులు మాగంటి గాలిబు, శ్రీనివాసరావు వెంకటేశ్వర్లు కుమారుడు నరసింహారావును ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు నివాళులు అర్పించిన వారిలో జంగా సిద్ధారెడ్డి, రామకృష్ణ ,మాగంటి శ్రీనివాసరావు, వీరారెడ్డి, కృష్ణ యాదవ్, మేడి నాగేశ్వరరావు, మోదుగు బలరాం, కన్నె పోగు బలరాం తదితరులు ఉన్నారు



మహా పత్రిక
ANN తెలుగు

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి, డిసెంబర్ 24: మహా:** క్రీస్తు పుట్టుకను పురస్కరించుకొని క్రైస్తవ భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండగ క్రిస్మస్. పండుగ సందర్భంగా సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్రా వెంకట వీరయ్య సత్తుపల్లి జ్యోతి నిలియం రోమన్ క్యాథలిక్ చర్చి ప్రాంగణంలో నిర్వహిస్తున్న ప్రార్థనలకు హాజరై రెవరెండ్ ఫాదర్ గద్ద విజయభాస్కర్ తో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవ భక్తులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సంఘస్తులకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుసంపూడి మహేష్, కౌన్సిలర్ అనిల్, మధు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ చీరల పంపిణీ చేసిన దయాకర్ రెడ్డి



**నేలకొండపల్లి, డిసెంబర్ 24 మహా :** మండలంలోని రాయగూడెం గ్రామంలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన చీరల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ ను కట్ చేసి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం క్రిస్మస్ కు ముస్తాబవుతున్న గ్రామంలోని పలు చర్చిలను సందర్శించారు. కొర్లకుంట నాగేశ్వరరావు, నంబూరి రామారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, నంబూరి నరేందర్, కోసూరి రాజాబాబు, కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, అరెకట్ల గురవయ్య, తీగ రమణయ్య, బైరు లక్ష్మి నారాయణ, బోయిన గురవయ్య, సీత్యా నాయక్, సూరేపల్లి రవి, భూషయ్య, జంగం లక్ష్మి నారాయణ, అనంతు కాశయ్య, కట్టెకోల నాగార్జున, బాలాజీ, మరికంటి రమేష్, దుర్గ రెడ్డి, ఏటుకూరి చిన్న పుల్లయ్య, ఎనికే జానకి రామయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## స్నానాల లక్ష్మీపురంలో అభివృద్ధి పనులకు శుభారంభం



**వైరా , డిసెంబర్ 24, మహా:** డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం జిల్లా వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో పర్యటించారు. స్వగ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో రూ. 3.20 కోట్లతో చేపట్టిన నూతన అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం దేవాలయంలో పూజలు నిర్వహించారు. అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తిచేయాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. బిల్డింగ్ నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న విద్యుత్ లైన్లను వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మండల అధ్యక్షుడు శీల వెంకట నర్సిరెడ్డి, దొడ్డ పుల్లయ్య, మల్లు రామకృష్ణ, ఏదునూరు సీతారాములు, పొదిలి హరినాథ్, వడ్డే నారాయణ, పమ్మి అశోక్, పనితి శీను తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి



**పాలేరు, డిసెంబర్ 23, మహా:** ఈ నెల 26 వ తేదీన సీపీఐ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజ్మీరా రామ్మూర్తి నాయక్ అన్నారు. మంగళవారం సీపీఐ గైగోళ్లపల్లి గ్రామ శాఖ కార్యదర్శి తేలు పిచ్చయ్య అధ్యక్ష తన జరిగిన పార్టీ మండల కౌన్సిల్ సమావే శానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 26 వ తేదీన ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో జరగబోయే సీపీఐ శత జయంతి ఉత్సవాలు జయప్రదం చేయాలని అన్నారు. పేద ప్రజల హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం నిరంతరం సిపిఐ పనిచేస్తుందని, దున్నే వానికే భూమి కావాలని, తెలంగాణ సాయుధ పోరాటం నడిపి, వేలాది ఎకరాలను పేదలకు భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని, ఎందరో కమ్యూనిస్టు యోధులు ఈ పార్టీ కోసం తమ ప్రాణాలు త్యాగం చేశారని, వారిని స్ఫూర్తి గా తీసుకొని ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం ఎన్నో పోరాటాలు కొనసాగించారని, త్యాగాల పోరాటాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐదేనన్నారు.

# అటవీ భూమిలో మొక్కలు నాటండి

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



**ఖమ్మం, డిసెంబర్ 24:** గ్రామాలలో అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం మంత్రి, రఘునాథపాలెం మండలంలోని గ్రామాల్లో పర్యటించి ఎం.జి.ఎన్.ఆర్.ఈ. జి.ఎస్. నిధులతో చేపట్టిన అంతర్గత రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ముందుగా దొనబండ గ్రామంలో 58 లక్షలతో చేపట్టిన (18) అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈర్లపూడి గ్రామంలో మంత్రికి గ్రామస్తులు మంగళహారతితో స్వాగతం పలికగా, మంత్రి గ్రామంలో నిధులు ఒక కోటి ఎనిమిది లక్షలతో చేపట్టిన (33) అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, కొర్లబోడు తండాలో 16 లక్షలతో చేపట్టిన (3) అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామంలో ఉన్న అటవీ భూములలో ప్రజలకు ఉపాధి లభించేలా, అటవీ భూమిలో మొక్కలు నాటించే కార్యక్రమం చేపట్టాలని మంత్రి సూచించారు. గ్రామంలో స్మశాన వాటిక కోసం అవసరమైన భూమి తహసిల్దార్ తో సమన్వయం చేసుకొని గుర్తించాలని మంత్రి ఎఫ్.ఆర్.ఓ కు సూచించారు. అవసరమైన విద్యుత్ పోల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, గ్రామంలో ఒక అంగన్వాడీ భవన నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలని అన్నారు. గ్రామంలో కమ్యూనిటీ హాల్, అందులోనే గ్రంథాలయం ఏర్పాటు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, దీనికి అవసరమైన స్థలం ఎంపిక, నిధులు మొదలగు వివరాలు అందించాలని అన్నారు. కొర్లబోడు తండా గ్రామ పంచాయతీ భవనానికి ప్రహరీ గోడ నిర్మించాలని, గ్రామంలో అంగన్వాడి భవనానికి, లింకు రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలని అన్నారు. పంచాయతీ భవనానికి పైప్ లైన్ వేసి త్రాగునీటి సరఫరా వేయించాలని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ లకు ఉన్న అవసరాలను దశలవారీగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పంచాయతీల దగ్గర అందుబాటులో ఉన్న నిధులను ప్రణాళిక చేసుకుంటూ అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని, ఒకే రోజు అన్ని పనులు ప్రారంభించడం సాధ్యం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, తహసీల్దార్ విల్సన్, అటవీ, విద్యుత్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లోవిద్యుత్ అందించేందుకు పటిష్ఠ చర్యలు



**ఖమ్మం సిటి, డిసెంబర్ 24, మహా:** రాబోయే వేసవిలో విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు సర్కిల్ ఇంజనీర్ నిర్దిష్ట కార్యాచరణను ప్రకటించారు. గత వేసవిలో ఎదురైన సమస్యలను పరిగణనలోకి తీసుకుని డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరాను మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టినట్లు సర్కిల్ ఇంజనీర్ సురేందర్ పేర్కొన్నారు. పవర్ ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచడం, కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయడం, లోడ్ బదిలీ, అంతరాయాలను తగ్గించేలా 33/11 ఉపకేంద్రాల్లో నిర్వహణ చేపట్టడం ద్వారా విద్యుత్ సరఫరాను పటిష్ఠం చేస్తున్నారు. మున్సిపాలిటీలలో రింగ్ వ్యవస్థను బలోపేతం చేసి, ప్రతి ఉపకేంద్రానికి ప్రత్యామ్నాయ సరఫరా ఏర్పాటు చేస్తున్నారు. అంతరాయాలను విశ్లేషించి, సమస్య నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. అత్యవసర సేవలకు నిరంతర విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. నిర్దిష్ట కార్యాచరణతో గత సమస్యలను నివారించి వినియోగదారులకు నిరంతర విద్యుత్ అందించేందుకు కృషి చేస్తున్నట్లు సర్కిల్ ఇంజనీర్ తెలిపారు.

## ముమ్మరంగా టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**తల్లాడ డిసెంబర్ 24 మహా న్యూస్:** తల్లాడ పట్టణంలో తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా జరుగుతుంది.కార్యకర్తలకు అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుంది అనే భరోసా తో 100/- రూపాయలతో సభ్యత్వం తీసుకున్న వారికి 5 లక్షల రూపాయల ఇన్సూరెన్స్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇంతకు ముందు 2 లక్షల ఇన్సూరెన్స్ ని పార్టీ 5 లక్షలకి పెంచడం జరిగింది.తల్లాడ లో స్వచ్ఛందంగా టీడీపీ అభిమానులు సభ్యత్వ నమోదు కార్యక్రమం కి విశేష ఆదరణ చూపుతున్నారు.ఈరోజు 100 సభ్యత్వాలు ఆన్లైన్ చేయడం జరిగింది. తెలంగాణలో కూడ భవిష్యత్తు లో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రావాలని, నాయకుడు చంద్రబాబు నాయుడు , లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి అని తెలంగా ణ లో కూడ తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు కోసం కృషి చేయాలని కార్యకర్తలు కోరుకుంటున్నారు.

07
FOLLOW: @ANNTELUGU
25-12-2024
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# జిల్లా సంస్కృతిని అందరికీ తెలియజేయాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**భద్రాచలం, డిసెంబర్ 24. (మహా):** భద్రాద్రి జిల్లాలో భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి దేవస్థానంతో పాటు ఈ జిల్లాలో ఆదివాసి సాంస్కృతిక సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు, కల్చర్‌కు సంబంధించిన కళాఖండాలు, పర్యాటక దర్శనీయ స్థలాలు ఎన్నో ఉన్నాయని వాటిని కనులారా వీక్షించి ఇక్కడి సంస్కృతిని మీ జిల్లాలోని ప్రజలకు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం గోదావరి కరకట్ట ప్రదేశాలలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాల సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలిస్తున్న సమయంలో వికారాబాద్ జిల్లా జీవన్ పేట నుండి విహారయాత్రకు వచ్చిన విద్యార్థులతో ఆయన సరదాగా ముచ్చటించారు. భద్రాచలం రామయ్య దర్శనం, పర్ణశాలలోని సీతమ్మ వారి నారచిరల ప్రదేశాలు, పాపికొండల విహారయాత్ర యొక్క అనుభూతిని గురించి పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జిల్లాలో పర్యాటకానికి సంబంధించిన ఎన్నో గ్రామాలు ఉన్నాయని, ట్రైబల్ కల్చర్ కు సంబంధించిన ట్రైబల్ మ్యూజియం ఐటిడిఏ ప్రాంగణంలో ముస్తాబు



చేస్తున్నామని, అందరికీ ఆకర్షించేలా ట్రైబల్ కళాఖండాలకు సంబంధించిన స్టాల్స్, ట్రైబల్ వంటకాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని విద్యార్థినీ విద్యార్థులు అందరూ తల్లిదండ్రులతో కలిసి వచ్చి తప్పకుండా ఈ పర్యాటక స్థలాలను దర్శించి గిరిజనుల యొక్క కల్చర్ వింతలు విశేషాలు తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల మానవత్వం



**అశ్వారావుపేట, డిసెంబర్ 24, మహా:** మణుగూరు నుంచి భూపాలపల్లి వరకు ప్రయాణించిన ఆర్టీసీ బస్సులో జరిగిన సంఘటన మానవత్వానికి అద్దం పట్టింది. మణుగూరు బస్టాండ్ వద్ద బస్సు ఎక్కిన ఓ మహిళ భూపాలపల్లి లోని ఏరియా ఆసుపత్రి దగ్గర దిగే సమయంలో తన పర్సును పోగొట్టుకుంది. ఆ పర్సులో డబ్బు, ముఖ్యమైన పత్రాలు మాత్రమే కాకుండా, విలువైన సెల్ఫోన్ కూడా ఉండడంతో ఆమె ఆందోళన చెందింది. ఈ సమయంలో ఆ బస్సు డ్రైవర్ రవి, కండక్టర్ ఎస్.కె. నాగులమీరావలి (అశ్వారావుపేట వాసి) వారు పర్సును గుర్తించి, సురక్షితంగా బాధిత మహిళకు అందజేశారు. వారి ఈ మానవత్వానికి ప్రయాణికులు ప్రశంసలు కురిపించారు. ప్రస్తుతం ఎస్.కె. నాగులమీరావలి మణుగూరు డిపోలో విధులు నిర్వహిస్తున్నారు. అశ్వారావుపేటకు చెందిన ఆయన తన సేవా భావంతో గ్రామానికి గర్వకారణంగా నిలిచారు. పర్సుతో పాటు విలువైన వస్తువులను సురక్షితంగా అందజేసిన ఈ సంఘటన సేవా నిరతికి నిదర్శనంగా నిలుస్తుందని ప్రజలు అభినందించారు.

# సిఎస్ఐఆర్‌లో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం



**మణుగూరు, డిసెంబర్ 24, మహా :** హైదరాబాదులోని సీఎస్ఐఆర్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ లో ఐటిఐ పూర్తి చేసిన వారికి ఉద్యోగాల కోసం దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు మణుగూరు ఐటిఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐటిఐ లో ఎలక్ట్రీషన్, ఫిట్టర్, ఇన్స్ట్రుమెంట్ మెకానిక్, లేబరేటరీ అసిస్టెంట్, ఆరెండేసి, ఎంఎంవి, డ్రాట్స్మెన్ సీవిల్ కోర్సులు పూర్తి చేసిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన వారు ఆన్లైన్లో తమ దరఖాస్తులను అందజేయాలన్నారు. పూర్తి వివరాల కోసం http://www.iict.res.in వెబ్సైటులో చూసుకోవాలని తెలిపారు. ఈనెల 26 లోగా తమ దరఖాస్తులను ఆన్లైన్లో అందజేయాలన్నారు.

# వినియోగదారుల హక్కులను కాపాడాలి

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, డిసెంబర్ 24, మహా :** జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు కాపాడటానికి 1986వ సంవత్సరంలో అమల్లోకి వచ్చిందని అన్నారు. ఈ చట్టాన్ని 2019లో మార్పులు చేసి, వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టంగా రూపొందించారన్నారు. వినియోగదారులు రాయితీలు, ఉచిత ప్రకటనలను ఆన్లైన్లో చూసి మోసపోవద్దు అన్నారు. ఇలాంటి మోసాలను హ్యాకర్లు గుర్తించి దోచేస్తారని, పాస్వర్డ్ను సులువుగా పెట్టుకోవద్దని, ఓటీపీలను ఇతరులతో పంచుకోవద్దన్నారు. కొనుగోలు చేసిన వస్తువు తయారీ, చిరునామా, గడువు తేదీ మరియు కస్టమర్ కేర్ నెంబర్ ను సరి చూసుకోవాలన్నారు. పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, పౌరసరపరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి మనోహర్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రభావిత గ్రామంలో పర్యటించిన బలరాం

**భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 24, మహా:** కొత్తగూడెం ఏరియాలోని పెనగడప సింగరేణి ప్రభావిత గ్రామంలో గుర్తించి రెమిడీయేషన్ ప్లాన్ అండ్ నేచురల్ కమ్యూనిటీ రిసోర్స్ అగ్మెంటేషన్ ప్లాన్ సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులు మంగళవారం ఉదయం 10.45 గంటలకు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం ప్రారంభించారు. పెనగడప గ్రామంలో పర్యటించి సింగరేణి సంస్థ ద్వారా జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులను సంబంధిత అధికారులతో వెళ్లి సమీక్షించారు. అభివృద్ధి పనుల గురించి గ్రామ పంచాయతీరాజ్, ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

# అంబేద్కర్‌ను అవహేళన చేస్తే సహించేది లేదు

**కొత్తగూడెం, డిసెంబర్ 24, మహా:** కొత్తగూడెం అంబేద్కర్ ను అవహేళన చేస్తే సహించేది లేదని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. అంబేద్కర్ పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి కలెక్టర్ కార్యాలయం ఎదుట అంబేద్కర్ ఫోటోలతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అమిత్ షా పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. బిజెపి మనువాద భావజాలం అమిత్ షా మాటల ద్వారా బయటపడిందని, అంబేద్కర్ పట్ల బిజెపి వైఖరిలో ఎలాంటి మార్పురాలేదని ఆక్షేపించారు. అంబేద్కర్ ను బిజెపి మాతృ సంస్థలు ఆర్ఎస్ఎస్,జనసంఘ్ లు వ్యతిరేకించాయని రాజ్యాంగాన్ని ఆమోదించే సమయంలో అంబేద్కర్ ను తప్పుపట్టాయని దుయ్యబట్టారు. ఈకార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్, జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున రావు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**ఇల్లందు, డిసెంబర్ 24, మహా:** ప్రభుత్వ వైద్యశాలను ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆకస్మికంగా మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే డయాలసిస్ సెంటర్, పరీక్షలు నిర్వహించే ల్యాబ్‌ను పరిశీలించి అక్కడ చికిత్స పొందుతున్న నువ్వు రోగుల తో మాట్లాడుతూ వైద్యులు అందించే వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకుకొని, రోగులను పరామర్శించారు. వైద్యులు రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. నియోజకవర్గ ప్రజల కష్ట, సుఖాల్లో పాలుపంచుకుంటూ ఆరోగ్యాన్ని రక్షించడంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని, వారి ఆరోగ్యాన్ని కాపాడటమే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందన్నారు. వీధిలో పట్ల వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహించే వద్దని ఇది ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకువస్తుందన్నారు. రోగులకు అవసరమైన సదుపాయాలన్నీ కల్పించడంలో ప్రభుత్వం వేరకడిగేసే ప్రసక్తే లేదన్నారు. అనంతరం హాస్పిటల్ లో డెలివరీ అయిన ఐఎన్టియుసి నాయకుడు పడిదల నవీన్ పాప ప్రస్తుత పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. సూపరిండెంట్ డా. హర్షవర్ధన్, ఆర్ యంఓ డా. రామ్ నివాస్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, కాకటి భార్గవ్, పడిదల నవీన్, నాయకులు బానోత్ శారద, ఉల్లింగ సతీష్, బక్కతట్ల వెంకన్న, పందిళ్ళ వెంకటేశ్వర్లు, రవి, తదితరులు ఉన్నారు.





# రాహుల్ విద్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**చర్ల, మహా:** స్థానిక రాహుల్ విద్యాలయంలో మంగళవారం ప్రీ ప్రైమరీ విద్యార్థులచే సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు దేవదూతలుగా మరియు శాంతాక్లాజ్ వేషధారణ లో వచ్చి అందరినీ ఆకర్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వర్మ రాజు,మీసాల మాధురి, మౌనిక, శ్రావణి, లావణ్య, శ్రావణిలు పాల్గొన్నారు.



# ఆపార్‌పై అవగాహన

**చర్ల, మహా:** చర్ల గురు దేవ్ విద్యాలయంలో మంగళవారం ఆపార్ కార్డు జనరేట్ చేయడం పై విద్యార్థినీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చర్ల మండల విద్యా శాఖాధికారి పరిటాల వెంకటరమణ , ఆపార్ స్ట్రాంగ్ పర్సన్ గా నియమించబడిన యాదగిరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతీ విద్యార్థికి ఈ ఆపార్ కార్డ్ తప్పనిసరి అని, వీటిలో ఎటువంటి తప్పులు లేకుండా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇది ప్రతి విద్యార్థి భవిష్యత్తుకు సంబంధించినది కనుక ప్రతి ఒక్కరూ సహకరించగలరని కోరారు.